తపస్య సంవత్సరము 01.11.2015

## వ్యర్థ సంకల్పాల నుండి ముక్తి వారము

**1. స్వమానము** – నేను మన్‌జీత్ సో జగత్‌జీత్‌ను.

- **'మనసుకు యజమానులుగా ఉన్నవారే విశ్వానికి యజమానులుగా అవ్వగలరు. బ్రహ్మా బాబా మన్‌జీత్‌గా అయ్యి విశ్వానికి యజమానిగా అయ్యారు.' – భగవానువాచ**
- ఇక్కడ ఎంత ఎక్కువ కాలం మనసుకు యజమానిగా ఉంటారో అంత ఎక్కువ కాలం అక్కడ విశ్వానికి యజమానిగా ఉంటారు అని బాబా చెప్పారు.

**2. యోగాభ్యాసం –**

1. **బాప్‌దాదా ఉవాచ – 'మనసుకు యజమానిగా అయ్యి బ్రహ్మాబాబా ఎలా అయితే రోజూ మనసును చెక్ చేసుకునేవారో అలాగే స్వయాన్ని పరిశీలించుకోండి, వ్యర్థ సంకల్పాలను సమాప్తం చెయ్యండి.'** రోజంతా తమ సంకల్పాలకు కాపలా ఉంచండి. పరిశీలించుకుంటూ వ్యర్థాన్ని సమర్థంలోకి పరివర్తన చేసుకోండి.
2. **బాప్‌దాదా ఉవాచ – 'మనసుకు యజమానిగా అయ్యి దానిని ఎంతగా బిజీగా పెట్టుకోండంటే అది మరోవైపుకు ఆకర్షితమై మీ చేతిలో ఉన్న కళ్లెం ఢీలా అవ్వకూడదు.'** మనసును వ్యర్థం నుండి ముక్తి చేసుకోవడానికి సహజమైన మరియు సరళమైన సాధనము – మనసుకు టైమ్‌టేబుల్‌ను తయారు చేసుకోవడము, ఆ మనసును శ్రేష్ఠ స్వమానాలతో, సమర్థ సంకల్పాలతో బిజీగా పెట్టుకోవడము. మేము అనేకసార్లు మీకు మనసు యొక్క దినచర్యను పంపించాము. ఈసారి మీరు మీకోసం ఒక దినచర్యను తయారు చేసుకోండి.

**3. ధారణ - రూలింగ్ పవర్ మరియు కంట్రోలింగ్ పవర్**

- ఒక విజయవంతమైన శాసకుడిలో(పాలకుడిలో) రూలింగ్ పవర్ మరియు కంట్రోలింగ్ పవర్ రెండూ ఉంటాయి. ఇవి లేని శాసకుడు సుపరిపాలనను ఇవ్వలేడు, అంతే కాక ఎక్కువ సమయము సింహాసనముపై కూర్చోలేడు. కనుక మన్‌జీత్ సో జగత్‌జీత్ ఆత్మలకు ఈ ధారణ అత్యావశ్యకము.

**4. స్వచింతన -**

- వ్యర్థము, సాధారణము మరియు సమర్థ సంకల్పాల పరిభాష ఏమిటి?
- ఎక్కడెక్కడ నేను వ్యర్థంలో ఇరుక్కుని ఉన్నాను?
- ఈ వ్యర్థ సంకల్పాల బీజము/ద్వారము ఎక్కడ ఉంది?
- ఈ వ్యర్థ సంకల్పాల నుండి ముక్తి పొందడానికి నేనేమి చెయ్యాలి?

**5. తపస్వీల కొరకు –** ప్రియమైన తపస్వీకుల్లారా! వ్యర్థం నుండి ముక్తి గురించి బాబా ప్రారంభం నుండి చెప్తూనే వచ్చారు. మేము బాబా దగ్గరకు వచ్చినప్పుడు కూడా బాబా ఇదే చెప్పారు. ఎన్ని సంవత్సరాలు గడిచిపోయాయి ఈ పురుషార్థంలో! ఈరోజు స్వయాన్ని పరిశీలించుకుని నేను వ్యర్థం నుండి ముక్తిని పొందాను అన్న సర్టిఫికేట్‌ను ఇచ్చుకోగలమా? ఏదో ఒక రోజు మనం వ్యర్థం నుండి ముక్తి అవ్వవలసిందే ఎందుకంటే వ్యర్థం ఉంటే మనం వరదానీ దేవీదేవతలుగా అవ్వలేము. వ్యర్థం నుండి ముక్తి అవ్వవలసిందే అన్నప్పుడు **ఈరోజు, ఇప్పుడే, ఈ క్షణమే ఎందుకు కాకూడదు...???**